క్లుప్తంగా

ప్రారంభమైన వార్షికోత్సవాలు



దుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామంలో గ్రామ దేవతల ఆలయ మొదటి వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో దుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి అభిషేకం, మంగళ హారతి, గణపతిపూజ, స్వస్తివచనం, కలశస్థాపన, అఖండ దీపారాధన, పంచామృతభిషేకం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దంపతులు స్వరూప, విఠల్, ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం గ్రామ దేవతలకు బోనాల ఊరేగింపు ఉంటుందని గ్రామ పెద్దలు అన్నారు.

బగలాముఖి ఆలయంలో పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖి శక్తిపీఠంలో మంగళవారం వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ భూదాత పబ్బ స్వరూప రమేశ్‌గుప్తా దంపతులు, ఆలయ అర్చకుడు సంతోష్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సన్మానం



రాజును సన్మానిస్తున్న నాయకులు

నర్సాపూర్: రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ షంభీపూర్ రాజు మొదటి సారిగా నర్సాపూర్ వచ్చారు. దీంతో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు దావూద్ తదితరులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

అమర సైనికులకు నివాళి



సైనికుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

నిజాంపేట(మెదక్): పుల్వామ ఉగ్రదాడిలో మృతి చెందిన అమర సైనికుల చిత్రపటాలకు మంగళవారం నిజాంపేటలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రతాప్, సహకార సంఘం మాజీ చైర్మన్ కిష్టారెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ బాబు, నాయకులు రమేశ్, స్వామి, సిద్ధిరాంరెడ్డి, జాల పోచయ్య, మహేశ్, రాజగోపాల్, పాల్గొన్నారు.

'విద్యార్థులకు మన సంస్కృతిని నేర్పాలి'



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

మనోహరాబాద్(తూప్రాన్): విద్యార్థి దశ నుంచే వారికి మన సంస్కృతి, సంప్రదాయాలను అలవాటు చేయాలని జైన్ ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ దక్షిణామూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని కాళ్లకల్ శివారులోని జైన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీరాం, కాళ్ళకల్ సర్పంచ్ మల్లేశ్ పాల్గొన్నారు.

మున్నూరు కాపు యూత్ మండల కమిటీ ఎన్నిక

నర్సాపూర్: మున్నూరు కాపు యూత్ మండల కమిటీ అధ్యక్షుడిగా నర్సాపూర్‌కు చెందిన సతీష్‌కుమార్ మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణ మున్నూరు కాపు సంఘం ప్రతినిధుల సమక్షంలో యూత్ కమిటీ ప్రతినిధులను ఎన్నుకున్నారని సతీష్‌కుమార్ తెలిపారు. ఉపాధ్యక్షుడిగా అరుణ్, ప్రశాంత్, శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా నరేష్, భాస్కర్, వెంకటేష్ ఎన్నికయ్యారు. ఎన్నికైన ప్రతినిధులను, సంఘం నాయకులు శంకర్, బాల్‌రాజ్, నర్సింగ్‌రావు, వెంకటరమణ సన్మానించారు.

వ్యాయామంతో ఆరోగ్యం

- హెల్త్ సెక్రెటరీలు విజయ, స్వప్న
- వ్యాధుల నివారణపై అవగాహన ర్యాలీ



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిట్కుల్‌లో సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): ప్రతీ నిత్యం వ్యాయాయం చేయడం వల్ల ఎలాంటి రోగాలు రావని, ఆరోగ్యం భద్రంగా ఉంటుందని హెల్త్ సెక్రెటరీలు విజయ, స్వప్న అన్నారు. మంగళవారం మండలంలోని చిటుకుల్, ఫైజాబాద్ గ్రామాల్లో ఆర్యోగ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో సైకిల్ ర్యాలీ నిర్వహించి, దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించి, వ్యాధిగ్రస్తులకు మందుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైకిల్ తొక్కడం, వ్యాయమాలు, యోగా చేయడం వల్ల శరీరం తేలికగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా మగవారికి పొగాకు ఉత్పత్తులు తినడం వల్ల వచ్చే క్యాన్సర్, మహిళల్లో రక్తహీనత తదితర వ్యాధులపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): అసంక్రమిత వ్యాధులు నివారించడానికి చేగుంటలో ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ పీహెచ్‌సీ నుంచి వడియారం వరకు విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీ చేశారు. ప్రభుత్వ వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, చేగుంట పీహెచ్‌సీ డాక్టర్ అనీల్‌కుమార్, సిబ్బంది పగడయ్య, పద్మ, అనిత, జ్యోతి, కిరణ్‌కుమారి, ఆశవర్కర్లు నాగమణి, శేఖమ్మ పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని కుకునూర్ గ్రామంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు 3 ఏళ్ల పై బడిన వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ మహమ్మారిపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశవర్కర్‌లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): పట్టణంలో వైద్య ఆరోగ్యశాఖ వారు నిర్వహించిన ఆరోగ్య మేళాను మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, మున్సిపల్ కమీషనర్ ఉమాదేవి, కౌన్సిలర్లు, వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



రామాయంపేట(మెదక్): పట్టణంలో.



నర్సాపూర్: ర్యాలీలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది



పెద్దశంకరంపేటలో..

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలో వైద్య ఆరోగ్యశాఖ వారు హెల్త్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధరాంలు, చల్మెడ సర్పంచ్ నర్సింహరెడ్డి, ఏఎన్ఎం నిర్మల, అనురాధ, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో వైద్యసిబ్బంది హెల్త్‌మేళ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ రాజేందర్, ఎంపీహెచ్ఓ శివశంకర్ వైద్యసిబ్బంది విద్యార్థులతో సైకిల్‌ర్యాలీ నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, ఏఎన్ఎం ప్రమీళ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై తప్పనిసరిగా శ్రద్ధ కనబర్చాలని ఎంపీపీ శ్రీనివాస్ అన్నారు. పేటలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి వికాస్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుంట్ల రాములు, సర్పంచ్ ప్రకాష్, సిబ్బంది సాయిలు, వెంకటేశం తదితరులున్నారు.

నర్సాపూర్: ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్సాపూర్‌లో సైకిలు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయనిర్మల వ్యాయామంపై, క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టామని ఆమె చెప్పారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో చేపట్టిన సైక్లింగ్ ర్యాలీలో తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, వైద్యులు ఆనంద్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, హెచ్ఎం వెంకటస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ జావీద్‌పాషా, మాజీ ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, వైద్య సిబ్బంది, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు



ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిని సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని సూరారం గ్రామంలో వెలసిన శ్రీరేణుకామాత ఆలయ వార్షికోత్సవాలకు హాజరైన ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పవన్‌గౌడ్, కిషన్‌గౌడ్ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిని సన్మానించారు. ఆయన వెంట ఏఎంసీ మాజీ చైర్మన్ గంగా నరేందర్, సర్పంచ్‌లు రాజిరెడ్డి, పోచయ్య, బీఆర్ఎస్ నాయకులు పడాల సిద్దిరాములు, ఖాజాపూర్ భిక్షపతి, జంగరాయి, చందంపేట పీఏసీఎస్ చైర్మన్‌లు శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, ఉపసర్పంచ్ జీవన్, ఎడ్ల కిష్టయ్య, చిన్న రమేశ్‌గౌడ్ ఉన్నారు.

సేవాలాల్ జయంతి ఏర్పాట్ల పరిశీలన



కౌడిపల్లి(నర్సాపూర్): ఏర్పాట్లు పరిశీస్తున్న అధికారులు

నర్సాపూర్: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లను జిల్లా అధికారులు మంగళవారం పరిశీలించారు. పట్టణ పరిధిలోని సేవాలాల్ ఆలయ ఆవరణలో జయంతిని నిర్వహించాలని నియోజకవర్గ బంజారా ఉద్యోగులు, గిరిజన సంఘాల నాయకులు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సేవాలాల్ జయంతి వేడుకల నోడల్ అధికారి జెంలానాయక్, డీటీడబ్ల్యూఓ కేశురాం నాయక్ మంగళవారం ఆలయ ఆవరణలో ఏర్పాట్లను పరిశీలించారు. వారి వెంట గిరిజన సంఘం నాయకులు, బంజారా ఎంప్లాయీస్ ప్రతినిధులు రాంచందర్, సామ్యానాయక్ తదితరులు ఉన్నారు.

తూప్రాన్: సేవలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరుతూ లంబాడీల ఐక్యవేదిక జిల్లా కోఆర్డినేటర్ రాథోడ్ జయపాల్ నాయక్ తహసీల్దార్ జ్ఞానజ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట జిల్లా కోఆర్డినేటర్ నాయక్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మండల పరిధిలోని నార్సింగి శివారులోని ఆలయంలో బుధవారం సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి జరుగుతుందని మాజీ ఎంపీటీసీ పూల్‌సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా నార్సింగి నుంచి సేవాలాల్ ఆలయం వరకు పాదయాత్ర జరుగుతుందని చెప్పారు.

కౌడిపల్లి(నర్సాపూర్): గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ హహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని మండల గిరిజన నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం కౌడిపల్లిలో ఈనెల 15న శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆలయంవద్ద ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో శేరితండా సర్పంచ్ రాజునాయక్, భుజిరంపేట మాజీ సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, నాయకులు దూద్యనాయక్ తదితరులు ఉన్నారు.

జీపీలకు నిధులు మంజూరు



మాట్లాడుతున్న జెడ్పీటీసీ మాధవిరాజు

చిన్నశంకరంపేట(మెదక్): గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి మండలంలోని ఆరు గిరిజన తండాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలకు నిధులు మంజూరు అయినట్లు జెడ్పీటీసీ పట్లోరి మాధవిరాజు తెలిపారు. మంగళవారం చిన్నశంకరంపేటలో మాట్లాడుతూ.. గవ్వలపల్లి తండా, జంగరాయి తండా, కామారం తండా, మిర్జాపల్లి తండా, సంకాపూర్ తండాలకు గ్రామ చాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. భవన నిర్మాణాలకు నిధుల మంజూరుకు కృషి చేసిన మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు, సీఎం కేసీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రమేశ్, గోపాల్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు లాల్యా, మహేందర్, పరశురామ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

'బలవంతంగా భూములు గుంజుకుంటున్నారు'



మాట్లాడుతున్న రైతులు

శివ్వంపేట(నర్సాపూర్): తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న పోడు భూములను అటవీ అధికారులు బలవంతంగా గుంజుకుంటున్నారని మండలంలోని బోజ్యా పంచాయతీ జగ్యా తండావాసులు వాపోయారు. తండా పరిధిలోని అటవీ భూమిని తాతల కాలం నుంచి సాగుచేసుకుంటున్నా.. తమకు పోడు పట్టాలు ఇవ్వకుండా వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. అక్రమ కేసులు నమోదు చేస్తు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఉన్నతధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై ఫారెస్ట్ సెక్షన్ అధికారి సత్యనారాయణ వివరణ కోరగా.. మగ్దుంపూర్ అటవీ ప్రాంతం జగ్యా తండాలో అటవీ భూములు సాగు చేసుకుంటున్న వారి వివరాలు ఉన్నతధికారులకు నివేదించామన్నారు. మూడు రోజుల క్రితం కొందరు అటవీ భూమిని కొత్తగా అక్రమించి సాగుచేసేందుకు భూమి చదును చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

విరాళం

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయస్వామి ఆలయానికి పెయింటింగ్ వేసేందుకు మంగళవారం దాత కేహెచ్ఆర్ సోషల్ వెల్ఫేర్ అధ్యక్షుడు హన్మంత్‌రావురూ.51 వేల చెక్కును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఆలయ ఫౌండర్, చైర్మన్ ఆంజనేయశర్మ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **అభివృద్ధి పనులు ప్రారంభం**



చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేటతో పాటు కర్నాల్‌పల్లి గ్రామాల్లో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. చందాయిపేటలో మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలను నిర్వహించారు. కర్నాల్‌పల్లి గ్రామంలో పోచమ్మ ఆలయంలో పూజలు చేసి, ముదిరాజ్ సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఎస్సీ కమ్యునిటీ హాల్, పద్మశాలి కమ్యునిటీహాల్‌కు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్‌లు సంతోష్‌రెడ్డి, శ్రీనివాస్, సొసైటీ చైర్మన్‌లు కొండల్‌రెడ్డి, పరమేశ్, నాయకులు రామగౌడ్, పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

◆ **సీసీరోడ్డు పనులు ప్రారంభం**

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని భాగీరథపల్లి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ.20 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను మంగళవారం సర్పంచ్ దయానంద్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, పీపీఎస్ చైర్మన్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ సాయిబాబాగౌడ్ పాల్గొన్నారు.

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

రేగోడ్(మెదక్): మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలో జనుముల పాండుకు రూ.60వేలు, గొండ్ల చిన్న సాయిలుకు రూ.41,500ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ కళావతి మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సాయిలు, నాయకులు జైపాల్ రెడ్డి, విఠల్, సోషల్ మీడియా మండల ఉపాధ్యక్షులు సురేందర్, అనిల్, రాజశేఖర్, షాదుల్, సంగయ్య పాల్గొన్నారు.

◆ **కొప్పోల్ జాతరను విజయవంతం చేయండి**

పెద్దశంకరంపేట(మెదక్): మహాశివరాత్రిని పురస్కరించుకొని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయంలో నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని తహసీల్దార్ చరణ్ సింగ్ అన్నారు. మంగళవారం ఐకేపీ కార్యాలయంలో ఆలయ కమిటీ, పోలీసులు, వైద్యసిబ్బంది, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో జాతర ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతరలో వైద్య శిబిరంతో పాటు, బండ్ల ఊరేగింపు సందర్భంగా పోలీసు బందోబస్తు, మౌలిక వసతుల కల్పన చేపడుతున్నామని, భక్తులు సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బాపురాజు, వైద్యులు వికాస్, సర్పంచ్‌లు సత్యనారాయణ, ప్రకాష్, అనంతరావు, శంకర్‌గౌడ్, ఆర్ఐ.ప్రభాకర్, ఆలయ కమిటీ సభ్యులు పరమేశ్వర్, సీతారామారావు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘ భవనానికి నిధులు మంజూరు

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



పాపన్నపేట(మెదక్): అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

పాపన్నపేట(మెదక్): ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరీ చేయనున్నట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మల్లంపేటలో ఎల్లమ్మ దేవతకు ఆమె ప్రత్యేక పూజలు చేసి, సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముదిరాజ్ సంఘ భవ నిర్మాణానికి ఆర్థిక సాయం చేయనున్నట్లు చెప్పారు. గౌడ కులస్తులకు టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రకాల ప్రయోజనాలను చేకూరుస్తుందన్నారు. ఆమె వెంట జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, సర్పంచ్ బాపురెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, విగ్రహ దాత వెంకట్ రాములు గౌడ్ దంపతులు, గౌడ సంఘం నాయకులు లక్ష్మాగౌడ్, చెన్నాగౌడ్, ఉస్మాన్‌గౌడ్, నాగరాజ్‌గౌడ్, రాముగౌడ్, రమేష్‌గౌడ్, పందరి గౌడ్, శంకర్‌గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షుడు బాబాగౌడ్ పాల్గొన్నారు.

కాండం తొలిచేపురుగు.. జాగ్రత్త



చేగుంట(తూప్రాన్): పంటను పరిశీలిస్తున్న ఏడీఏ వసంత సుగుణ



రేగోడ్(మెదక్): జొన్న పంటను పరిశీలిస్తున్న ఏఓ జావిద్

చేగుంట(తూప్రాన్): కాండం తొలిచే పురుగును నివారించుకోవాలని రైతులకు వ్యవసాయశాఖ ఏడీఏ వసంత సుగుణ అన్నారు. మండలంలోని ఉల్లితిమ్మాయిపల్లి గ్రామంలో వరిపంటలను ఏడీఏ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాండం తొలిచే పురుగుతో పాటు ఆర్మీవామ్‌ను గుర్తించినట్లు తెలిపారు. వీటి నివారణ కోసం కార్టాఫ్‌హైడ్రోక్లోరైడ్, క్లోరాన్ట్రానిలిప్రోల్ మందులను పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శోభారాణి, రైతులు రాంచంద్రం, లచ్చయ్య పాల్గొన్నారు.

రేగోడ్(మెదక్): మండలంలోని కొండాపూర్, ప్యారారం గ్రామాల్లో మంగళవారం ఏఓ జావిద్ ఆయా పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జొన్న పంటలో మొగి పురుగు నివారణకు క్లోరంట్రానిలిప్రోల్ మందును ఎకరాకు 80 ఎంఎల్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. వరి పంటలో కాండం తొలుచు పురుగు(మొగి పురుగు)ఈ దశలో ఎక్కువగా ఆశిస్తుందని, దీని నివారణకు కార్టప్ హైడ్రాక్లోరైడ్ 4జీ గుళికలు 8 కిలోలు ఎకరాకు లేదా క్వినాల్ ఫాస్ 2 ఎంఎల్‌ను లీటర్ వాటర్ అనే రసాయన మందులను పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈఓలు సునీల్ కుమార్, వినిత్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

ప్రమాదబీమా.. కుటుంబానికి ధీమా



ప్రమాదబీమా చేస్తున్న పోస్టల్ శాఖ సిబ్బంది

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల పరిధిలోని అంతారం గ్రామస్తులకు సర్పంచ్ అశోక్‌గౌడ్ సమక్షంలో పోస్టల్ ప్రమాద బీమాపై అవగాహన కల్పించామని పోస్టల్ శాఖ సిబ్బంది అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏడాదికి రూ.399తో రూ.10 లక్షల ప్రమాద బీమా పథకం అందుబాటులో ఉందని, ఈ పథకానికి తప్పనిసరిగా పోస్టల్ పేమేంట్ బ్యాంకు ఖాతా ఉండాలన్నారు. ఈ పథకం 18 నుంచి 65 ఏళ్ల వరకు వర్తిస్తుందన్నారు. ఈ బీమా చేయించుకున్న వారికి ప్రమాదంలో మరణం సంభవించినా.. శాశ్వత వైకల్యం ఏర్పడినా.. రూ. 10 లక్షలు చెల్లిస్తారన్నారు. కాగా గ్రామస్తులు సుమారు వంద మందికి పైగా పోస్టల్ పేమేంట్ బ్యాంకు ఖాతా తెరవడంతో పాటు, పోస్టల్ ప్రమాద బీమా చేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరహరి, వార్డు సభ్యులు ప్రకాశ్, పెంటమ్మ, పోస్టల్ శాఖ సిబ్బంది ఎస్‌కే.ఆసిఫ్, మహేంద్ర, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

భూములు దోచుకునేందుకే ధరణి

నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్‌యాదవ్



మట్లాడుతున్న మురళీధర్‌యాదవ్

కౌడిపల్లి(నర్సాపూర్): పేదల భూములను దోచుకునేందుకే బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణిని తీసుకువచ్చిందని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ ఆరోపించారు. మంగళవారం రాత్రి కౌడిపల్లి మండలం బూరుగడ్డలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఎనిమిదేళ్లుగా నర్సాపూర్‌లో అభివృద్ధి జరగలేదని, నర్సాపూర్‌లో ఆర్టీసీ డిపో ఉన్నా గ్రామాలకు బస్సులు రావడం లేదని అన్నారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో మాత్రమే అభివృద్ధి జరుగుతోందని, నర్సాపూర్ నియోజకవర్గాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాయమాటలను ప్రజలు నమ్మడంలేదని, బీజేపీతోనే ప్రజాసమస్యలు పరిష్కారమవుతాయని వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాకేష్, జిల్లా ఉపాధ్యక్షుడు కాజిపేట రాజేందర్, మండల ఇన్‌చార్జి గోడ రాజేందర్, నాయకులు శేఖులు, అశోక్, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి



చిలప్‌చెడ్(నర్సాపూర్): మాట్లాడుతున్న రమేశ్‌గౌడ్

చిలప్‌చెడ్(నర్సాపూర్): రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ బలోపేతమయ్యేందుకు రాష్ట్రంలోని 11 వేల కేంద్రాల్లో యుద్ధప్రతిపాదికన కార్నర్ సమావేశాలు నిర్వహిస్తున్నాయని, ప్రజాగోస – బీజేపీ భరోసా పేరుతో ఈ సమావేశాలు కొనసాగిస్తామని మండల బీజేపీ ఇన్‌చార్జ్ పాపగారి రమేశ్‌గౌడ్ అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని అజ్జమర్రి గ్రామంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దశరథ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, అజ్జమర్రి మాజీ సర్పంచ్ నాగేశ్, యువమోర్చా అధ్యక్షుడు సత్యం, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ వెంకటేశం, నాయకులు కృష్ణ, గంగారం, లక్ష్మణ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): గ్రామస్థాయిలో బీజేపీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు మండల పరిశీలకుడు రామకృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో బీజేపీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోణం విఠల్, ప్రధాన కార్యదర్శి మంగళి కృష్ణ, నాయకులు అనిల్, బాబు నాయక్, ఆర్.సాయిలు, కృష్ణ, బీరాజిరావు, నగేష్, మేడికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



చిలప్‌చెడ్(నర్సాపూర్): మహిళకు కంటి అద్దాలు పెడుతున్న ఎంపీపీ వినోదరెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, మండల ప్రత్యేక అధికారి పద్మ అన్నారు. మంగళవారం మండలంలోని గౌతాపూర్ గ్రామంలో వారు కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంటి సమస్యలు ఉన్న రోగులకు కంటివెలుగు కార్యక్రమం ఓ వరం లాంటిది అన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు కంటివెలుగుకు అర్హులేనన్నారు. కంటి సమస్యల పరిష్కారానికి నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూప, ఎంపీటీసీ సునీత, కార్యదర్శి దుర్గ, వైద్యారోగ్య సబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో మంగళవారం కంటివెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి ప్రారంభించారు.ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్ చిలుక గంగాధర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

తూప్రాన్: మండలంలోని ఆయా గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం కొనసాగుతోంది. మంగళవారం ఘనపూర్, దాతర్‌పల్లి గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీడీఓ అరుంధతి ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బందితో పాటు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): ఉచిత కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రూప్ల తండాలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.